క్లుప్తంగా

రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

తుర్కపల్లి : రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రామోజీనాయక్ తండ, ధర్మారం గ్రామంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలుగల వెంకటేష్, చాడ బాస్కర్ రెడ్డి, మోహన్ బాబు, పట్టు నాయక్, సురేందర్, చందర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం



బొడ్రాయికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలో గురువారం బొడ్రాయి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని వచ్చి బొడ్రాయికి సమర్పించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపు



గంధం ఊరేగింపులో పాల్గొన్న ముస్లింలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని హజరత్ సయ్యద్ షా అబ్బాస్ ఖదిరీ దర్గా ఉర్సు గురువారం రాత్రి ప్రారంభమైంది. దర్గా నుంచి జాతీయ రహదారి మీదుగా గంధం ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ.సలీం తదితరులు పాల్గొన్నారు.

మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జ్యోతి



కన్నెబోయిన జ్యోతి

రామన్నపేట : అఖిల భారత యాదవ మహాసభ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిని నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యంయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నరాల నిర్మల పాల్గొన్నారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా కిష్టయ్య

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో గురువారం సీఐటీయూ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన కూరెల్ల కిష్టయ్యను నియమించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, నాయకలు దాసరి పాండు తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల మల్లా రెడ్డికి నివాళి

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు పైళ్ల మల్లారెడ్డి వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయన స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్య రాణి ఉపేందర్ రెడ్డి, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, కొమ్మిడి లక్ష్మా రెడ్డి, ఈర్లపెల్లి నర్సింహా, పైళ్ల గణపతి రెడ్డి, గంటపాక శివ, తుర్కపెల్లి సురేందర్, కందాడి సత్తిరెడ్డి, చీరిక శ్రీశైలం రెడ్డి, క్లైం సుదర్శన్ రెడ్డి, కొండే కిష్టయ్య, దుబ్బ లింగం, చెరుకు జంగయ్య పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీఓ దేవేందర్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరించారు. ఆయన వెంట ఎంపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం):మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కోల లక్ష్మమ్మ గురువారం మృతి చెందింది. మృతురాలి కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ సుంచు మల్లయ్య, మాజీ సర్పంచ్ కోల సత్తయ్య, నాయకులు పెండెం పురుషోత్తం, సోలిపురం రాంరెడ్డి, సుంచు నాగరాజు, సుంచు శ్రీనువాస్ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : పట్టణ కేంద్రానికి చెందిన గణగాని సంటయ్య, మొరిగాడి పరుశరాములు కారు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబాలను గురువారం మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించి రూ. 5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, సీస రాజేష్, సీస సత్తయ్య, ఎండీ గోరమియా, సుధీర్, మహేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా గ్రామీణ రోడ్లు

- ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని పల్లె రహదారులు
- కంకరతేలి అధ్వానంగా మారిన వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



పల్లెర్ల -వేములకొండ స్టేజీ మధ్య అధ్వానంగా ఉన్న రోడ్డు



పల్లెపహాడ్ - కొరటికల్ మధ్య ఇలా..

ఆత్మకూరు(ఎం): మండలంలోని గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. ఏళ్ల తరబడి రోడ్లు మరమ్మతులకు నోచుకోక పోవడంతో అడుకో గుంత.. గజానికో గొయ్యిలా మారాయి. కంకర తేలిన గతుకులు, గుంతల రోడ్లపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. ఎక్కడ గుంత ఉందో.. ఏ పక్కన గొయ్యి ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని పల్లెపహడ్ –కొరటికల్ వరకు, సింగారం – మొదుగుకుంట వరకు, వలిగొండ మండలం వేములకొండ స్టేజీ – పల్లెర్ల వరకు, టి. రేపాక – కప్రాయపల్లి వరకు, రహీంఖాన్‌పేట స్టేజీ నుంచి గ్రామం లోపలి వరకు, కూరెల్ల – రాఘవాపురం వరకు, పల్లెర్ల – కూరెల్ల వరకు గల రోడ్లు 15ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో కంకర తేలి రోడ్లు పూర్తిగా ధ్వంసమయయ్యాయి. కంకర తేలిన రహదారుల్లో ప్రయాణించాలంటనే వాహనదారులు జంకుతున్నారు. రాత్రి వేళ గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగుతున్నాయి. ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి గ్రామీణ రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



ఎన్నో ఏళ్లుగా రోడ్లు మరమ్మతులకు నోచుకోవడం లేదు. బీటీ లేచిపోయి కంకర తేలాయి. మా గ్రామం నుంచి రాఘవాపురం, పల్లెర్ల గ్రామాలకు వెళ్లే రోడ్లు సైతం గుంతలు పడి దెబ్బతిన్నాయి. బండి మీద ఆయా గ్రామాలకు పోవాలంటే ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నాం. –బాషబోయిన రాములు, కూరెల్ల

మరమ్మతులు చేపట్టాలి



సింగారం నుంచి మొదుగుకుంట వరకు బీటీ రోడ్డు అధ్వానంగా ఉంది. రాత్రి వేళ గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగుతున్నాయి. వాహనాలు సైతం దెబ్బతింటున్నాయి. ధ్వంసమైన రోడ్లపై ప్రయాణించలేక ఇబ్బందులు పడుతున్నాం రోడ్డుకు మరమ్మతులు చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించిన పట్టించుకోవడం లేదు.
– మేడి సాగర్, సింగారం

ప్రతిపాదనలు పంపించాం



గుంతలమయంగా ఉన్న గ్రామీణ బీటీ రోడ్లను గుర్తించాం. ఆ రోడ్లకు రెన్యూవల్ బీటీ వేయడానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాలేద. నిధులు మంజూరైతే రెన్యూవల్ పనులు మొదలు పెడుతాం
– సుదాకర్. ఏఈ పీఆర్ విభాగం, ఆత్మకూరు(ఎం)

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మొగిలిపాక పుష్ప ఇంట్లో సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇంద్రియాల గ్రామంలో సన్నబియ్యం లబ్ధిదారు మొగిలిపాక పుష్ప ఇంట్లో సన్నబియ్యంతో వండిన అన్నంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని పేదలు తినలేక పస్తులుంటున్నారని వారి కడుపు నింపేందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖాబాబురావు, మాజీ సర్పంచ్ దొడ్డి అలివేలు, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, సామ మధుసూదన్‌రెడ్డి, క్లైం రాఘవరెడ్డి, మర్రి నర్సింహ రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, ఏర్పుల శ్రీనివాస్, కుక్క దానయ్య, ఉడుతల సాయి, పానుగంటి లింగస్వామి, బద్దం రాజేశ్వర్, చింతల శ్రీశైలం, బద్దం నర్సింహ, టింగిల్‌కార్ వెంకటేశం, కొండమడుగు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

రాజాపేట : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని డీపీఓ సునంద అన్నారు. పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీరు. పారిశుద్ధ్యం, పచ్చదనం అంశాలపై చర్చించి ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండు వద్ద గల పశువుల నీటితొట్టిని పరిశీలించారు. సమావేశంలో ఎంపీఓ ఆవుల కిషన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణ, అంగన్‌వాడీ టీచర్లు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మే 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పలు కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్యామల శోభన్ బాబు, పబ్బాల శ్రీరాములు, సట్టి విజయ్, కుక్క నరేష్, మైలారం వెంకటేష్, లింగస్వామి, నరసింహ, పెంట సత్యనారాయణ, కోట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ధరణి కష్టాలు తొలగించేందుకే 'భూ భారతి'

- ఎమ్మెల్యే మందుల సామేల్



మాట్లాడుతున్న మందుల సామేల్

మోత్కూరు : ధరణి కష్టాలు తొలగించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అధ్యక్షతన భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. భూ రికార్డులలో జరిగిన పొరపాట్లు, తప్పులను అధికారులు సవరణ చేయకుండా గత ప్రభుత్వం ధరణిని తీసుకొచ్చిందన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ రిటైర్డ్ అధికారులు, నిపుణులతో అధ్యయనం చేయించి భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ భారతి చట్టంపై ప్రజలలో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. చట్టంపై విద్యావంతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య, తహసీల్దార్ ఎం.ఉపేందర్, ఎంపీడీఓ డీ.బాలాజీ, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పోచం జగన్, ఎండీ .సమీర్, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, వంగాల సత్యనారాయణ, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, యానాల దామోదర్‌రెడ్డి, తీపిరెడ్డి సోమిరెడ్డి పాల్గొన్నారు.

నాంచారమ్మ జాతరకు ఏర్పాట్లు చేయాలి



మాట్లాడుతున్న చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో మే 10, 11, 12 తేదీల్లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఎరుకల నాంచారమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎరుకల నాంచారమ్మ జాతరపై ఎరుకలి సంఘం నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర నిర్వహణకు ప్రభుత్వం రూ. 5లక్షలు మంజూరు చేస్తుందన్నారు. దేవాలయం వద్ద విద్యుత్‌లైట్లు, తాగునీరు, మరుగుదొడ్లు, రోడ్డు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామశివారు నుంచి దేవాలయం వరకు సీసీరోడ్డు, దేవాలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి నిరంతరం విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు అధికారులకు విన్నవించారు. సమావేశంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఎంపీఓ మాజిద్, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సాయినాథ్, పంచాయతీకార్యదర్శి కొండమడుగు శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు క్లైం రాఘవరెడ్డి, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, కుతాడి మల్లేశ్, కుతాడి మహేశ్, కుతాడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన



నృత్యం చేస్తున్న విద్యార్థులు

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన జరుగుతుందని మండల విద్యాధికారి గవ్వా జ్యోతి అన్నారు. గురువారం బోగారం ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకట్ రెడ్డి, ఏఏపీసీచైర్మెన్ ధనమ్మ, ఉపాధ్యాయులు విద్యారాణి, శ్రీలత, శేఖర్, సదానందం, సరిత మాజీ ప్రధానోపాధ్యాయులు ఆష్రఫ్‌అలీ, బి.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వంద పని దినాలు కల్పించాలి

తుర్కపల్లి : ఉపాధి కూలీలకు వంద రోజుల పని కల్పించాలని ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యలయంలో 2024–25 ఆర్థిక సంవత్సరంలో కూలీలకు అత్యధిక పని దినాలు కల్పించిన గోపాల్‌పూరం ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్దెమర్రి మహేష్, తిరుమలపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ హుస్సేన్, టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతిలను సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఓ లింగంపల్లి నర్సయ్య, ఈసీ యశోద, టీఏ జ్యోతి ,చంద్రం, శేఖర్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

'చరితార్థుడు' పుస్తకావిష్కరణ



పుస్తకం ఆవిష్కరిస్తున్న కవులు

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, రచయిత రెబ్బ మల్లికార్జున్ రాసిన చరితార్థుడు పుస్తకాన్ని గురువారం తెలంగాణ సారస్వత పరిషత్ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్దారెడ్డి ఆవిష్కరించారు. పుస్తకాన్ని డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ తూర్పు మల్లారెడ్డి అంకితం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, బండారు జయశ్రీ, ఆత్మీయ భారతి అధ్యక్షులు వాకిటి రామిరెడ్డి, బోగోజు గోవర్దన్, అరవింద రాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం



జేసీబీతో రోడ్డు తవ్విస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

ఆత్మకూరు(ఎం): ఈ నెల 8న 'నిధులు మంజూరైనా.. మొదలు కాని పనులు' అనే శీర్షికతో సాక్షి దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సెంట్రింగ్ లైటింగ్ సిస్టమ్, డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చర్య తీసుకోవాలని వినతి

మోత్కూరు : మోత్కూరు పెద్ద చెరువులోకి వరద నీరు వెళ్లకుండా నూతనంగా ఏర్పాటు చేసిన స్మైల్ వెంచర్ యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మోత్కూరుకు వచ్చిన కలెక్టర్ హనుమంతరావుకు పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బయ్యని రాజు, పోచం సోమయ్య, ఎస్.డి.జమాల్, ఆంబోజు రామ్మూర్తి, అన్నెపు వెంకట్, యానాల దామోదర్‌రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు తదితరులు పాల్గొన్నారు.

పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులు



భువనగిరి : కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి : కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వాసవీ క్లబ్, పట్టణ కిరాణ, జనరల్ మర్చంట్ అసోసియేషన్, రోటరీ క్లబ్, ఆర్ట్ ఆఫ్‌లివింగ్, ఎలక్ట్రికల్ మర్చంట్ అసోసియేషన్, క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. పట్టణంలోని పొట్టి శ్రీరాముల విగ్రహం నుంచి వినాయక చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్, లక్ష్మయ్య, సంతోస్, రవి, న ర్సింగ్‌రావు, వినోద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో..

జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి పట్టణంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కోల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఖాజా అజీమొద్దీన్, ఇట్టబోయిన గోపాల్, తుమ్మల పాండు, ఏక్బాల్ చౌదరి, సుదగాని రాజు, తాడూరి భిక్షపతి, ఇస్మాయిల్, నాగరాజు పాల్గొన్నారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

భువనగిరిటౌన్ : కశ్మీర్‌లో పర్యాటకులపై దాడులు జరిపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జహంగీర్ అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి గురువారం స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, మా టూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, మాతయ్య, వడ్డెబోయిన వెంకటేష్, వనం రా జు, చింతల శివ, లావుడియా రాజు, భాస్కర్, రాహుల్, షేక్ రియాజ్ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ



యాదగిరిగుట్ట : నివాళులర్పిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: కశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణంలో భజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, బీజేపీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వైకుంఠద్వారం నుంచి పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వీహెచ్‌పీ, భజరంగ్ దళ్, స్థానిక యువత పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

జమ్ముకశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ గురువారం పట్టణ కేంద్రంలో సీపీఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఉగ్రవాదులను ఉక్కుపాదంతో అణిచివేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు క్లైం కృష్ణ, బండి జంగమ్మ, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యుడు పేరబోయన పెంటయ్య, కల్లెపల్లి మహేందర్, పేరబోయిన మహేందర్, రాజు, బంగారి, రాయగిరి బాలకిషన్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : కశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, చిన్న చెల్మయ్య, అధికార ప్రతినిధి మేకల శ్రీనిహస్, కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, డొంకన రాజు, శంకర్, చాంద్ పాష, కృష్ణ, నరేష్, కందుకూరి వేణు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్: కొవ్వొత్తులు పట్టుకుని ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



చౌటుప్పల్: ముస్లింల ఆధ్వర్యంలో..

మతం ముసుగులో దాడి చేయడం దుర్మార్గం

చౌటుప్పల్ : మతం ముసుగులో పర్యాటకులపై దాడి చేయడం దుర్మార్గమని మున్సిపల్ కౌన్సిలర్ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఎండీ.బాబాషరీఫ్ అన్నారు. ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ గురువారం రాత్రి పట్టణ కేంద్రంలో ముస్లింలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బంగారిగడ్డ కాలనీ నుండి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖానా చైర్మన్ ఎండీ.కరీం, మాజీ చైర్మన్ ఎండీ.ఎజాస్‌పాష, నాయకులు వహీద్‌భాయ్, కమ్రుద్దీన్, చాంద్‌పాష, అజ్జు,సయ్యద్ ఖదీర్, షేక్ ఖదీర్, ఇమామ్ కమ్రుద్దీన్, చాంద్‌పాష పాల్గొన్నారు.

రాజాపేట : కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ గురువారం మండలంలోని చల్లూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ, విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

కదనరంగంలా వరంగల్ సభకు తరలిరావాలి



ఆలేరురూరల్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కదనరంగంలా తరలిరావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున రావాలన్నారు. రాష్ట్రంలో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు అన్ని రకాలుగా విసిగిపోయారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, ఎసిరెడ్డి మహేందర్‌రెడ్డి, పత్తి వెంకటేష్, కుండె సంపత్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట : ఈ నెల 27న వరంగల్ జిల్లా లోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభను విజ యవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనర ల్ పాపట్ల నరహరి గురువారం ఒక ప్రకటనలో కోరారు. వరంగల్ సభ విజయవంతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయా లన్నారు.

మోత్కూరు : ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ కోరారు. గురువారం మండలంలోని పనకబండ, రాగిబావి గ్రామాల్లో సభ విజయవంతం కోసం నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో ఆ యన పాల్గొని మాట్లాడారు. సమావేశాల్లో మా జీ సర్పంచ్‌లు బత్తిని తిరుమలేష్, రాంపాక నా గయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ విష్ణుమూర్తి, వెంకటేషం, ఏలె నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, భిక్షంరెడ్డి, గణేష్, స్వామి, మత్స్యగిరి, రమేష్, అంజయ్య, బుచ్చయ్య, బత్తిని మహేష్ పాల్గొన్నారు. మండలంలోని పాటిమట్ల గ్రామంలో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని గురువారం బండి రాజు అధ్యక్షతన నిర్వహించారు. మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మినర్సింహారెడ్డి మాట్లాడుతూ వరంగల్ సభకు నాయకులు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రచ్చ సంజీవరెడ్డి, ఎ గిరగాని శ్రీనివాస్, గనగాని రాజేష్, యాదగిరి, బండ స్వరూప పాల్గొన్నారు.

వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ (టాస్కా) మండల అధ్యక్షుడు ముడుంబై జయమోహానా చార్య అన్నారు. గురువారం మండలంలోని మల్లాపురం గ్రామంలోని పంచాయతీ ఆవరణలో వయోధికులతో కలిసి టాస్కా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టాస్కా సభ్యులు డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం, వయోధికులు సాలూరి స్వామి, రాములు, సత్తయ్య, గీరెడ్డి, ధర్మారెడ్డి, స్వామి, పెంటయ్య, సుశీల, శ్రీశైలం, రామచంద్రం, చొక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సత్య సాయిబాబా ఆరాధనోత్సవం

రాజాపేట : మండల కేంద్రంలో శ్రీ సత్యసాయి బాబా ఆరాధన మహోత్సవాన్ని గురువారం శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారాంతపు సంతలో పులిహోర, మంచినీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు మాడిశెట్టి సత్యనారాయణ, కో కన్వీనర్ జెడల ప్రవీణ్‌కుమార్, సభ్యులు సకినాల శ్రీనివాస్, బాలకిషన్, పుల్లూరి శ్రీనివాసులు, శ్రీనివాస్, సిద్దులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

ఆత్మకూరు(ఎం): పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని కొరటికల్ లో నిర్వహించిన సమభావన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స మావేశంలో ఏపీఓ పక్కీరయ్య, మొలుగూరి లక్ష్మి ఉన్నారు.

ఓపెన్ జిమ్ పరికరాలు ధ్వంసం



ధ్వంసమైన జిమ్ పరికరాలు

బీబీనగర్ : మండలంలోని భట్టుగూడెం గ్రామంలోని ఓపెన్ జిమ్ పరకరాలను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గురువారం ఉదయం స్థానికులు గమనించి పంచాయతీ కార్యదర్శి సత్తిరెడ్డికి సమాచారం ఇచ్చారు. ఆయన ఓపెన్ జిమ్‌ను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.